ఈ–పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 05, డిసెంబర్ 2023

## కొత్త ప్రభుత్వం కోసం సిద్ధమవుతున్న సచివాలయం.. నేమ్ బోర్డుల తొలగింపు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సర్వం సిద్ధమవుతోంది. సచివాలయం, అసెంబ్లీలను కొత్త ప్రభుత్వం కోసం సిద్ధం చేస్తున్నారు. సెక్రటేరియట్ లో పాత నేమ్ ప్లేట్లను తొలగించారు. కొత్త మంత్రుల కోసం ఛాంబర్లను సిద్ధం చేస్తున్నారు. సిబ్బందిని కూడా ఏర్పాటు చేసే పనిలో ఉన్నారు. మరోవైపు కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 9వ తేదీన భారీ స్థాయిలో విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... సచివాలయంలోకి ఎవరైనా వచ్చేలా చేస్తామని తెలిపారు. ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా చేస్తామని చెప్పారు. ఇంకోవైపు అసెంబ్లీకి కూడా కొత్త రంగులు వేస్తున్నారు.



## కేసీఆర్ లేని తెలంగాణను ఊహించులేక పోతున్నాం

- ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం
- నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం: ఎమ్మెల్యే కాలేరు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 04:** అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తామని.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. సోమవారం ఆయన 'ఇయ్యాల్టి న్యూస్' తో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తన గెలుపుకు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కేసిఆర్ లేని తెలంగాణను ఊహించుకోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎమ్మెల్యేగా గెలిచి.. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలు కరోనా, ఒక సంవత్సరం ఆర్థిక మాంద్యం ఉన్నా అభివృద్ధి చేశానని చెప్పారు. రెండో సారి భారీ మెజార్టతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, గులాబీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు..





భారీ మెజార్టీతో గెలిపొందిన సందర్భంగా సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అంబర్ పేట వంజరి సంఘం నాయకులు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 04



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నేత కోట్ల రామకృష్ణ

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, డిసెంబర్ 04

## డిప్యూటీ సీఎం, కీలక శాఖలు, స్పీకర్ పదవిపైనే లొల్లి




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలచుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా రెండో శాసనసభను రద్దు చేసి.. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుకూలంగా ఎన్నికల సంఘం నివేదికతో గెజిట్ కూడా విడుదల అయింది. సోమవారం ఉదయం నుంచి దర్బార్ హాల్‌లో ప్రమాణస్వీకారం కోసం కావాల్సిన సరంజామా కూడా సిద్ధం చేశారు. ఇక, ప్రకటన వస్తుందని అనుకుంటున్న సమయంలో సీన్ మారింది. ఎమ్మెల్యే అభ్యర్థుల సీఎల్పీ నేత ఎంపిక నిర్ణయాన్ని అధిష్టానానికి అప్పగించారు ఎమ్మెల్యేలు. సీఎల్పీ సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ పరిశీలకులు విషయాన్ని ఢిల్లీ పెద్దలకు పంపారు. అటు కొత్త సీఎం కాన్వాయ్ రెడీ చేశారు. మంత్రివర్గానికి అవసరమైన వాహనాలు కూడా సిద్ధం చేశారు. కానీ కాంగ్రెస్ మార్క్ రాజకీయంతో సీఎం ఎవరు అనేది నిర్ణయం జరగడం లేదు. తెలంగాణలో సీనియర్ల మధ్య పోటీ ఉండటంతో పార్టీ అధిష్టానం మరోసారి సంప్రదింపుల ద్వారానే తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు హస్తిన బాట పట్టారు. ఇప్పటికే సీఎంగా రేవంత్‌రెడ్డికి అధిష్టానం నుంచి లైన్ క్లియర్ వచ్చినప్పటికీ, డిప్యూటీ సీఎం, కీలక శాఖలు, స్పీకర్ పదవిపైనే పీటముడి వీడటం లేదు. పీసీసీ అధ్యక్ష పదవిపైనా సందిగ్ధత వీడటం లేదు. సీఎం పదవి రెడ్డి సామాజిక వర్గానికి అవకాశమిస్తే, పీసీసీ చీఫ్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి పదవులు ఎస్సీ, బీసీలకు ఇద్దామని కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్లు సమాచారం. ఈక్రమంలోనే కీలక శాఖలపైనా సీనియర్ నేతలు పట్టుబడుతుంటంతో ఏకాభిప్రాయం పొసగడం లేదు. ఇదిలావుంటే బీసీ కోటాలో తనకు డిప్యూటీ సీఎం ఇవ్వాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన గౌడ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ కోరుతున్నారు. అటు మొదటి నుంచి సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి అయితే ఒకే, లేదంటే సింగిల్ డిప్యూటీ సీఎం పోస్ట్ ఉండాలంటున్నారు భట్టి. ఒక్కటే డిప్యూటీ సీఎంతో పాటు కీలక శాఖపై భట్టి పట్టుపడుతున్నారు. మరోవైపు డిప్యూటీ వద్దంటే స్పీకర్ పదవి తీసుకోవాలని భట్టికి హైకమాండ్ సూచినట్లు తెలుస్తోంది. ఒకవేళ భట్టి విక్రమార్క స్పీకర్ ఛైర్ వద్దంటే మంథని నుంచి గెలుపొందిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అసెంబ్లీ స్పీకర్ పదవి కట్టబెట్టె ఇచ్చే యోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. ఇంతకాలం సీఎం పదవి కోసం ఎదురుచూస్తున్న మాజీ పీసీసీ చీఫ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, తనకు సీఎం ఇవ్వకపోతే తన సతీమణికి మంత్రిపదవి ఇవ్వాలంటున్నట్లు తెలుస్తోంది. ఇది అట్ల ఉంటే తెలంగాణలో పదవుల పంచాయితీ తేలకపోవడంతో హస్తిన బాట పట్టారు పార్టీ అబ్జర్వర్లు. నవంబర్ నెలలో తెలంగాణతో పాటు జరిగిన 3 రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలైంది. ఈ క్రమంలోనే అయా రాష్ట్రాల ఓటమిపై అధిష్టానం సమీక్ష నిర్వహిస్తోంది. త్వరలో జరుగునున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యలో అగ్ర నాయకత్వం బిజీగా ఉంది. దీంతో తెలంగాణపై ఈ సాయంత్రం వరకూ హైకమాండ్ పెద్దగా ఫోకస్ పెట్టినట్టు కనిపించలేదు. తెలంగాణ కేబినెట్ కూర్పు కొలిక్కి రాకపోవడంతో పార్టీ ముఖ్యనేతలను అధిష్టానం ఢిల్లికి పిలుపించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధిష్టానం క్లియరెన్స్ కోసం తెలంగాణ నేతలు ఎదురుచూపులు చూస్తున్నారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

## స్పీడు పెంచిన 'మిగ్జామ్'... నిజాంపట్నం హార్బర్ లో పదో నెంబరు ప్రమాద హెచ్చరిక



**ఇయ్యాల్టి న్యూస్, వెదర్, డిసెంబర్ 04:** నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించిన మిగ్జామ్ తీవ్ర తుపాను ఏపీ తీరం దిశగా పయనిస్తోంది. సోమవారం మధ్యాహ్నం వరకు గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించిన తుపాను, గత 6 గంటలుగా 10 కిలోమీటర్ల వేగంతో పయనిస్తోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి ఈశాన్యంగా 100 కి.మీ దూరంలో, నెల్లూరుకు ఆగ్నేయంగా 120 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది నెల్లూరు-మచిలీపట్నం మధ్య బాపట్లకు సమీపంలో తీరం దాటుతుందన్న అంచనాల నేపథ్యంలో, నిజాంపట్నం హార్బర్ లో పదో నెంబరు ప్రమాద హెచ్చరిక ఎగురవేశారు. నిజాంపట్నం తీరంలో ప్రస్తుతం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. హార్బర్ సమీప ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారులు సూచించారు. అటు, మిగ్జామ్ తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలోనూ భారీ వర్షపాతం నమోదైంది. 24 గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదైంది. తిరుమలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో తిరుమల ఆకాశగంగ, గోగర్భం, పాపవినాశనం, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టంతో తొణికిసలాడుతున్నాయి.





# గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధినేత చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ భవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యే ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం.

# 2024లో జరిగే ఎన్నికల్లో మోడీ హాట్రీక్ సృష్టిస్తారు

### బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** 2024లో జరిగే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చి మోదీ హ్యాట్రిక్ సృష్టిస్తారని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు. తాజాగా జరిగిన నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిక ఫలితాలు ప్రజల ఆకాంక్షను జాతీయ స్థాయిలో ప్రతిబింభించాయని స్పష్టం చేశారు. నరేంద్రమోడీ అభివృద్ధి రాజకీయాలకు ప్రజలు జై కొట్టారని తెలిపారు. ఇండియా కూటమి విభజన రాయకీయాలను ప్రజలు తిరస్కరించారని తెలిపారు. మోడీ అసాధారణ పనితీరుకు రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ప్రజలు బీజేపీకి పట్టం క్టారని తెలిపారు. మధ్యప్రదేశ్ లో గతంలో కంటే బీజేపీకి ఎక్కువ మెజారిటీ ఇచ్చారని అన్నారు. అవినీతి విధానాలు, 10 జన్‌పథ్ కేంద్రీకృతంగా జరిగే రాజకీయాలను ప్రజలు తిరస్కరించడంతో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ అధికారం కోల్పోయిందన్నారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీకి పెద్ద మెజారిటీ ఇవ్వలేదు. కామారెడ్డిలో ముఖ్యమంత్రి, కాబోయే ముఖ్యమంత్రిని ఓడించి చరిత్ర సృష్టించాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకే 14 శాతం ఓటింగ్ శాతం పెరిగిందని చెప్పారు. "గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే తమ ఓటు బ్యాంక్ 100 శాతం పెంచుకునే 8 స్థానాల్లో విజయం సాధిం చావున్నాం. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చేందుకు పట్టుదలతో లక్ష్యం కోసం ముందుకు సాగుతామని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయి స్తాయనీ, కాం గ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు రికార్డును బ్రేక్ చేస్తుందని పెరిక సురేష్ వెల్లడించారు.



మందకృష్ణ, కిషన్‌రెడ్డిలతో ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్

### స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్

# డాక్టర్ ఆంజనేయ గౌడ్ రాజీనామా



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తన పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియామకం మేరకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ గా జనవరి 5వ తేదీ2023నాడు బాధ్యతలు చేపట్టిన ఆంజనేయ గౌడ్ 11 నెలలు పదవిలో ఉన్నారు. ఆయన సోమవారం తన రాజీనామా పత్రాన్ని క్రీడలు యువజన పర్యాటక అభివృద్ధి ముఖ్య కార్యదర్శి కి అందజేశారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోవడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ, గౌరవ కేసీఆర్ ఇచ్చిన బాధ్యతలు మేరకు 10 నెలల కాలంలో సీఎం కప్ నిర్వహణతో పాటు తన శక్తి మేరా క్రీడా రంగానికి సేవలు చేశానని ఆయన వివరించారు.

# హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు

- ఎన్నికల్లో ఈటలను ఓడించిన కౌశిక్ రెడ్డి
- పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులతో వాగ్వాదానికి దిగారంటూ ఫిర్యాదు
- ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనన్న పోలీసులు
- 290, 353, 506 సెక్షన్ల కింద కేసు



ఇయ్యాల్టి న్యూస్, హుజూరాబాద్, డిసెంబర్ 04: హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను ఓడించిన బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో ఐపీసీ సెక్షన్ 290, 353, 506 కింద కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డి ఓట్ల లెక్కింపు వేళ పోలీసులతో వాగ్వాదానికి దిగి ఉద్రిక్త వాతావరణం సృష్టించారని, ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని పోలీసులు అంటున్నారు. కాగా, పోలింగ్ కు ముందు తనను గెలిపించకపోతే తన కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యం అని పాడి కౌశిక్ రెడ్డి ప్రకటించడం సంచలనం సృష్టించింది.

# వినోద్ కుమార్ సహా పలు కార్పొరేషన్ చైర్మన్ల రాజీనామా



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కేసీఆర్ ప్రభుత్వంలో పని చేసిన పలువురు కార్పొరేషన్ చైర్మన్లు రాజీనామాలు చేస్తున్నారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి బోయినపల్లి వినోద్ కుమార్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో పనిచేస్తామని ప్రకటించారు. వినోద్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేషన్ చైర్మన్లు రాజీనామా చేశారు.రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న సోమా భరత్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్‌గా ఉన్న జూలూరి గౌరీశంకర్, గొర్రెలు, మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఉన్న దూదిమెట్ల బాలరాజు, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న రవీందర్ సింగ్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న కే వాసుదేవరెడ్డి, టీఎస్ఎండీసీ చైర్మన్‌గా ఉన్న మన్నె క్రిశాంక్, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఉన్న గెల్లు శ్రీనివాస్, గీతవృత్తిదారుల సహకార సంస్థ చైర్మన్‌గా ఉన్న పల్లె రవికుమార్, టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్‌గా ఉన్న పాటిమీద జగన్‌మోహన్‌రావు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న అనిల్ కూర్మాచలం, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న గజ్జెల నగేశ్, టీఎస్‌ఫుడ్స్ చైర్మన్‌గా ఉన్న మేడే రాజీవ్‌సాగర్, శాక్స్ చైర్మన్‌గా ఉన్న ఆంజనేయగౌడ్, రెడ్‌కో చైర్మన్‌గా ఉన్న వై సతీశ్‌రెడ్డి, ట్రైకార్ చైర్మన్‌గా ఉన్న రామచంద్రనాయక్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న గూడూరు ప్రవీణ్, జీసీసీ చైర్మన్‌గా ఉన్న వాల్యానాయక్, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు రాజీనామాలను సమర్పించారు.



# తుమ్మ ముళ్లు బాగా గుచ్చుకున్నట్లేగా..

- కేసీఆర్‌కు తుమ్మల చురక
- తుమ్మ ముళ్లు కావాలా? పువ్వాడ పువ్వులు కావాలా? అంటూ వ్యాఖ్యలు
- ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చిన తుమ్మల

**ఇయ్యాల్టి న్యూస్, ఖమ్మం, డిసెంబర్ 04:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన తుమ్మల నాగేశ్వరరావు మరోసారి స్పందించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడుతూ... తుమ్మ ముళ్లు కావాలా? పువ్వాడ పువ్వులు కావాలా? అంటూ తుమ్మలకు చురకలు అంటించారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు తుమ్మల తానూ గెలిచారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'తుమ్మ ముళ్లు బాగా గుచ్చుకున్నట్లేగా మీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి..' అని ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు తమదైన రీతిలో స్పందిస్తున్నారు.

# ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించిన కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలతో హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కీలక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఓటమికి దారి తీసిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఓడిపోయిన నియోజకవర్గాల్లోని పరిస్థితులపై సమీక్షతో పాటు భవిష్యత్ కార్యక్రమంపై నేతల అభిప్రాయాలను కేటీఆర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో తాము 39 స్థానాలు గెలవడం ద్వారా గౌరవప్రదమైన స్థానంలోనే ఉన్నామని భావిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో బాధ్యతాయుత విపక్షంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ భవన్ కేంద్రంగా అందరికీ అందుబాటులో ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా, ఈ సమావేశానికి మాజీ మంత్రులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు కూడా హాజరయ్యారు.

# తెలంగాణ మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్

- గెజిట్‌ను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందించిన సీఈవో, ఈసీ ముఖ్య కార్యదర్శి
- పాత శాసనసభ రద్దై కొత్త శాసనసభ కొలువుతీరనుంది
- కొత్త సీఎం, మంత్రులకు వాహనాలు సిద్ధం చేసిన అధికారులు




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** తెలంగాణలో మూడో శాసనసభ ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు గెజిట్‌ను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు... సీఈవో, ఈసీ ముఖ్య కార్యదర్శి అందించారు. దీంతో పాత శాసనసభ రద్దై కొత్త శాసనసభ కొలువు తీరనుంది. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాజ్ భవన్ చేరుకొని ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందించారు. గెలుపొంది ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందించారు.

### కొత్త మంత్రుల కోసం వాహనాలు సిద్ధం

కొత్త ముఖ్యమంత్రి, మంత్రుల కోసం కొత్త కాన్వాయ్‌లను సిద్ధం చేశారు. కొత్త మంత్రుల కోసం వాహనాలను సిద్ధం చేసిన అధికారులు వాటిని దిల్ కుష అతిథి గృహానికి తీసుకు వచ్చారు.

# కేసీఆర్‌తో భేటీకి మల్లారెడ్డి, అల్లుడు రాజశేఖరరెడ్డి, సుధీర్ రెడ్డిల గైర్హాజరు

### ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌తో సమావేశం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04:** బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు సోమవారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. అంతకుముందు బీఆర్ఎస్ భవన్‌లో వారు కేటీఆర్‌తో సమావేశమయ్యారు. అనంతరం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అయితే కేసీఆర్‌తో జరిగిన ఈ భేటీకి మాజీ మంత్రి మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర రెడ్డి, సుధీర్ రెడ్డిలు హాజరు కాలేదు. బీఆర్ఎస్ సమావేశానికి ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడంపై చర్చ సాగుతోంది.

# కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించిన జెయింట్ కిల్లర్ కాటిపల్లి

### కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04: కామారెడ్డి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, కాబోయే ముఖ్యమంత్రిగా ప్రచారంలో వున్న రేవంత్ రెడ్డిని తమ పార్టీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణా రెడ్డి ఓడించారని, 75 ఏళ్ల దేశ రాజకీయ చరిత్రలో ఇది మొదటిసారి జరిగిందని, కాటిపల్లి జెయింట్ కిల్లర్‌గా మారి కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాటిపల్లికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. మూడు రాష్ట్రాలలో బీజేపీ అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ తమ ఓటు బ్యాంకు 14 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు.అయితే, తాము అనుకున్న ఫలితాలు రాలేదన్నారు. జాతీయ నాయకత్వంతో సమీక్షించి లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. లోక్ సభ ఎన్నికల నాటికి తాము సమాయత్తమవుతామన్నారు. తెలంగాణ ప్రజల తీర్పును తాము గౌరవిస్తామన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిలను ఓడించి బీజేపీ, కాటిపల్లి చరిత్ర సృష్టించారన్నారు. తెలంగాణలో ఓటింగ్ శాతం పెరిగిన ఏకైక పార్టీ బీజేపీయే అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేశాయన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



# ఎన్నికల ఫలితాలతో స్టాక్ మార్కెట్ జోరు



**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, డిసెంబర్ 04:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్టాక్ మార్కెట్ కు కొత్త ఊపు తెచ్చాయి. నాలుగింట మూడు రాష్ట్రాలను బీజేపీ కైవసం చేసుకోవడంతో నిఫ్టీ, సెన్సెక్స్ జోరు కనబరిచాయి. నిఫ్టీ 20,500 పాయింట్ల పైకి చేరి కొత్త గరిష్టాన్ని నమోదు చేయగా.. సెన్సెక్స్ 30 లోని షేర్లు అన్నీ లాభాల్లో ట్రేడ్ అవుతుండడం విశేషం. సోమవారం సూచీలన్నీ లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 825 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 68,306 దగ్గర ట్రేడ్ అవుతోంది. నిఫ్టీ కూడా 248 పాయింట్లు పెరిగి 20,516 వద్ద ట్రేడ్ అవుతోంది.సెన్సెక్స్ 30 లోని ఎస్ బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, రిలయన్స్, ఎన్ టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, ఎల్ అండ్ టీ తదితర షేర్లు ఒక శాతం పైగా లాభంతో ట్రేడ్ అవుతున్నాయి. ఓవైపు శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగియడం, మరోవైపు ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో మార్కెట్లు జోరు మీదున్నాయి. వచ్చే ఏడాది నుంచి వడ్డీ రేట్లలో కోత ఉండవచ్చనే సంకేతాలు కూడా మార్కెట్ల జోరుకు కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణలో ముగిసిన ఎన్నికల కోడ్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 04: తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగిసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 9వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. దాదాపు రెండు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో, బీఆర్ఎస్ 39 నియోజకవర్గాల్లో, బీజేపీ 8 సీట్లు, మజ్లిస్ 7 సీట్లు, సీపీఐ 1 స్థానంలో గెలుపొందాయి. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోటీ పడుతున్నారు.

# ఇవేం ఫీట్లు రా బై.. కొంచెం అయితే ప్రాణాలే పోయేవి!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04: బస్సు ఫుల్‌గా ఉంటే మీరైతే ఏం చేస్తారు? ఎలాగోలా సర్దుకుని అదే బస్సులో ఓ మూల నిలబడి వెళ్తారు. లేదంటే వేరొక బస్సు వచ్చేవరకు వెయిట్ చేసి బస్సు రాగానే ఎక్కి వెళ్లిపోతారు. కానీ ఓ యువకుడు మాత్రం వెయిట్ చేసే టైం లేదనుకున్నాడో.. ఏమో తెలియదు గానీ.. బస్ రద్దీగా ఉందనీ ఓ ఐడియా వేశాడు. ఏది ఏమైనా అదే బస్సు ఎక్కి వెళ్లాలని గట్టిగానే నిర్ణయించుకున్నట్లు ఉన్నాడు. దీంతో అదే బస్సు వెనుక నంబర్ ప్లేట్ పక్కన ఉన్న చిన్న అంచుపై నిలబడి కిటికీని పట్టుకుని, ప్రయాణించాడు. అలాగే కొన్ని కిలోమీటర్లు ప్రయాణించి గమ్యస్థానానికి చేరుకున్నాడు. దీంతో బస్సు వెనుక వస్తున్న ఇతర వాహన దారులు అతగాడు ఎక్కడ పడిపోతాడో అని యమ టెన్షన్ పడిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ముంబైలోని బాంద్రా ప్రాంతంలో ఈ విచిత్ర సంఘటన చోటు చేసుకుంది.బాంద్రాలోని కార్టర్ రోడ్ నుంచి పీస్ హెవెన్ బస్ స్టాప్ మధ్య ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఈ వీడియోలో ఓ బస్సు వెనుక ఉన్న చిన్న అంచుపై ఓ వ్యక్తి నిలబడి ఉండటం గమనించవచ్చు. ఆ బస్ ఓ బస్ స్టాప్ వద్ద అగుతుంది. అంతలో ఓ భారీ గుంపు బస్సులోకి ఎక్కడం కనిపిస్తుంది. అయితే ఈ బస్సు వెనుక ఉన్న వ్యక్తి మాత్రం అంచుపై నిలబడి దర్జాగా ఉంటాడె. బస్సు కదిలేటప్పుడు దిగిపోతాడులే అనుకున్నారు. కానీ అతను మాత్రం అలాగే నిలబడి ప్రయాణించసాగాడు. ప్రమాదకరమైన స్టంట్‌ను చూసిన వాహనదారులు, బాటసారులు వీడియోను చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# పురావస్తు శాస్త్రవేత్తలకే కళ్లు బైర్లు..

## అక్కడి బౌద్ధ దేవాలయంలో బయటపడ్డ పురాతన నిధి..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04: మన చుట్టూ ఉన్న భూమిపై గతంలో మన పూర్వీకులు దాచిపెట్టిన, ఖననం చేసిన అనేక సంపదలు, పురావస్తు కళాఖండాలు దాగివున్నాయనేది వాస్తవం. అందుకు నిదర్శనంగానే తరచుగా తవ్వకాలలో అనేన విలువైన నిధి నిక్షేపాలు బయటపడుతుండటం మనం చూస్తుంటాం%ొౌ% ఈ నిధులు కొన్నిసార్లు భూమిలో తవ్వకాలు జరిపినప్పుడు, మరికొన్ని సందర్భాల్లో సముద్రంలో మునిగిపోయి పరిశోధకుల శోధనలో బయట పడుతుంటాయి. అలాంటి సందర్భాల్లో కొన్ని సార్లు.. విలువైన బంగారం, వజ్రాలు వంటివి కూడా అనేకం కనిపించాయి. వాటికి సంబంధించిన కథనలు కూడా వెలుగులోకి వచ్చాయి. తాజాగా కూడా అలాంటిదే ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. కుషానుల కాలం నాటి గొప్ప నిధి పాకిస్థాన్‌లో బయటపడినట్టుగా వచ్చిన వార్తలు చర్చనీయాంశంగా మారాయి.పాకిస్థాన్లో చాలా అరుదైన 2000 సంవత్సరాల నాటి నాణేల నిధి దొరికింది. ఇక్కడ లభించిన నిధిలో చాలా నాణేలు రాగితో తయారు చేయబడినట్టుగా తెలిసింది. ఇవి బౌద్ధ దేవాలయ శిధిలాలలో కనుగొన్నారు. ఈ నిధికి సంబంధించిన నివేదిక ప్రకారం.. ఇది ఆగ్నేయ పాకిస్తాన్‌లోని మొహెంజో-దారో విస్తారమైన శిధిలాల మధ్య ఉందని తెలిసింది. ఇది సుమారు 2600 %దీజ% నాటిదని సమాచారం.పురావస్తు శాస్త్రవేత్త, గైడ్ షేక్ జావేద్ అలీ సింధీ ఈ నిధి గురించి చెప్పారు. ఇది మొహెంజొదారో పతనం తర్వాత సుమారు 1600 సంవత్సరాల నాటిది. ఆ తర్వాత శిథిలాల మీద స్థూపం నిర్మించారు. త్రవ్వకాలలో ఈ నాణేలను కనుగొన్న బృందంలో షేక్ జావేద్ కూడా ఒకరు. ఈ దొరికిన నాణేల రంగు పూర్తిగా ఆకుపచ్చగా ఉంటుందని తెలిసింది. ఎందుకంటే రాగి గాలిని తాకిన తర్వాత రంగు మారుతుంది. శతాబ్దాలుగా పాతిపెట్టిన కారణంగా ఈ నాణేలు వృత్తాకార కుప్పగా మారాయి. ఈ నిధి బరువు గురించి పురావస్తు శాస్త్రవేత్తలు వివరిస్తూ.. బరువు సుమారు 5.5 కిలోల బరువుంటుందని చెప్పారు. ఈ నిధిని చూసిన ప్రతి ఒక్కరికి కళ్ళు బైర్లు కమ్మేసినట్టుగా అయింది.

# మిజోరం ఎన్నికల్లో ప్రతిపక్షానిదే విజయం..

## అధికార ఎమ్ఎన్ఎఫ్‌కు గట్టి షాక్



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ డిసెంబర్ 04: ఈశాన్య రాష్ట్రం మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 40 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో జోరం పీపుల్ మూవ్‌మెంట్(జడ్‌పీఎం) 27 స్థానాలను గెలుచుకుంది. మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)10, బీజేపీ 2, కాంగ్రెస్ ఒక స్థానంలో గెలుపొందాయి. తాజా ఫలితాల్లో అధికార ఎమ్ఎన్ఎఫ్‌కు గట్టి షాక్ తగిలింది. ఏకంగా ముఖ్యమంత్రి జోరంథంగా సహా డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు ఈ ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. లాల్‌దుహెూమా నేతృత్వంలోని జడ్‌పీఎం స్పష్టమైన మెజార్టీతో విజయం సాధించింది.వాస్తవానికి ఆదివారం (డిసెంబర్ 3న) తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు మిజోరం ఓట్ల లెక్కింపు కూడా చేపట్టాల్సి ఉంది. అయితే.. ఆదివారం తమకు ప్రత్యేక దినమని, ఆ రోజు కౌంటింగ్ వద్దంటూ ఆ రాష్ట్ర ప్రజలు, పలు సంస్థలు చేసిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం కౌంటింగ్ ప్రక్రియను సోమవారానికి (డిసెంబర్ 4) వాయిదా వేసింది. 40 సీట్లున్న మిజోరంలో నవంబర్ 7న ఎన్నికలు జరిగాయి.

# పోస్టాఫీస్‌నూ వదలలేదు!

## ఆ ఊరిలో వరుస దొంగతనాలు..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04: యాభై వేలకు పైగా జనాభా ఉన్న ఆ పట్టణంకి కంటినిండా కునుకు లేకుండా పోయింది. నిత్యం ఎక్కడో ఓచోట దొంగతనాలకు దొంగలు తెగబడుతున్నారు. ఏకంగా పోస్ట్ ఆఫీస్ దోపిడీ చేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దొంగతనాలు జరుగకుండా, జరిగినా పట్టించుకోకుండా, రికవరీ చేయకుండా, ప్రజలకు ధైర్యం కల్పించకుండా పోలీస్ చర్యలు ఉండటం ఇందుకు కారణంగా భావిస్తున్నారు. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణంలోని పోస్టాఫీసులో దొంగలు పడ్డారు. పోస్ట్ ఆఫీస్ మెయిన్ గేటు తాళాలు పగలగొట్టి కార్యాలయం లోకి ప్రవేశించిన దొంగలు ఇనుప బీరువాను పగలగొట్టి అందులో ఉంచిన రెండు లక్షల 90 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం యథావిధిగా పోస్ట్ ఆఫీస్‌కు వచ్చిన ఉద్యోగులు ప్రధాన గేటుకు వేసిన తాళం పగలగొట్టి ఉండటం చూసి కంగారుపడ్డారు. చోరీ జరిగిందన్న విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన బీరువాలో తనిఖీ చేయగా అందులోనే ఉంచిన రూ. 2.90 లక్షలు చోరీకి గురైన విషయం బయటపడింది. పోస్ట్ మాస్టారు గురువయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీంను పిలిపించి దొంగలను పట్టుకునే వేటలో పడ్డారు పోలీసులు. ఎన్నడు లేని విధంగా ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని దొంగలు టార్గెట్ చేయడం కోవెలకుంట్ల పట్టణంలో తీవ్ర చర్చణీయాంశంగా మారింది. పోస్ట్ ఆఫీస్ కార్యాలయానికి సీసీ కెమెరాలు లేకపోవడం, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం దొంగలను గుర్తుపట్టడం పోలీసులకు సాధ్యపడడం లేదు. ఇటీవల కాలంలో ప్రతి వ్యాపార సముదాయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి.

## ఆ తెగలో విచిత్ర సంప్రదాయం..పెళ్లి చేసుకోవాలంటే మేకప్ వేసుకుని మరీ ఆకర్షించే ప్రయత్నం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04: ఒక అబ్బాయి పెళ్లి కోసం అమ్మాయిని చూడడానికి వెళితే.. అక్కడ ముందుగా అమ్మాయి ఫ్యామిలీ రెడీ అవుతుంది. అమ్మాయి ని అందంగా రెడీ చేస్తారు. అదే సమయంలో వరుడు, వారి బంధువులను అతిధి మర్యాదలతో గౌరవిస్తారు. అయితే ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో నివసించే అమ్మాయి పెళ్లి విషయంలో విరుద్ధంగా జరుగుతుంది. ఎందుకంటే ఇక్కడ కొన్ని రకాల ఆటవిక తెగకు సంబంధించిన యువకులు తమ పెళ్లి చూపులకు వెళ్లే సమయంలో పెళ్లికి మేకప్ వేసుకుని పెళ్లికూతురును ఆకట్టుకునే ప్రయత్నం చేస్తారు. ఇలా తమ పెళ్ళికి అమ్మాయిలను ఆకర్షించే ప్రయత్నిస్తారు అబ్బాయిలు. డైలీ స్టార్ నివేదిక ప్రకారం కామెరూన్, నైజీరియాలో నివసిస్తున్న ప్రజలు నైజర్ తెగకు చెందిన యువకులు పెళ్లి చేసుకోవడానికి యువతులను ఆకర్షించడానికి ఈ సంప్రదాయాన్ని అనుసరిస్తారు. ఈ సంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకుంటే.. ఇది భార్యను దొంగిలించే పండుగ అని అర్థమవుతుంది. దీన్నే గురెవోల్ ఫెస్టివల్ అంటారు. ఈ పండుగ సమయంలో.. పురుషులు భారీ మేకప్‌ల వేసుకుంటారు. అందమైన దుస్తులు ధరించి అమ్మాయిలను ఆకర్షించడానికి నృత్యం చేస్తారు.ఇప్పుడు అబ్బాయిని ఇష్టపడే మహిళలు అతని భుజంపై చేయి వేస్తారు. ఇలా చేస్తే.. అతని ప్రేమను లేదా వివాహాన్ని ఆమె అంగీకరించిందని సూచన. ఈ పండుగ సంవత్సరానికి ఒకసారి వస్తుంది. అయితే ఇందుకు సంబంధించిన సన్నాహాలు మాత్రం సంవత్సరం పొడవునా జరుగుతాయి. యువతులను ఆకర్షించడానికి పురుషులు కూడా ఒక ప్రత్యేకమైన నృత్యాన్ని నేర్చుకుంటారు, తద్వారా మహిళలను తమ వైపు ఆకర్షితులయ్యేలా చేస్తారు. కొన్నిసార్లు అమ్మాయిలు తమకు నచ్చిన యువకుడితో జీవితాంతం బతకడానికి ఇష్టపడతారు.అదే సమయంలో కొందరు యువతులు కేవలం ఒక రాత్రికి మాత్రమే గడపడానికి యువకులను ఎంచుకుంటారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే వివాహిత మహిళలు కూడా ఈ పండుగలో పాల్గొనవచ్చు.

# ఈ యువతి ఫుడ్ హ్యాబిట్ వెరీ వెరీ స్పెషల్..

## ఇంటి గోడలను తినేస్తుంది.. నో ఎంట్రీ అంటున్న పొరుగువారు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04:** ఆరోగ్యంగా, దీర్ఘకాలం ఆనందంగా బతకాలంటే ప్రతి జీవి తప్పని సరిగా ఆహారాన్ని తీసుకోవాల్సిందే. తమ తమ అభిరుచిమేరకు భిన్నమైన ఆహారాన్ని తీసుకుంటారు. అయితే ఆరోగ్యంగా జీవించడానికి సమతుల్య ఆహారం తప్పనిసరి అన్న సంగతి తెలిసిందే. అయితే కొంతమంది ఆహారప్రియులు రోజూ రకరకాల ఆహార పదార్థాలను తినడానికి ఆసక్తిని చూపిస్తారు. ఈ ఆసక్తి వలన ఎల్లలుదాటి ఆహారం ఇతర ప్రాంతాల వారి ఆదరణ సొంతం చేసుకుంటుంది. అయితే ఎంతటి ఆహర ప్రియులైనా సరే ఓ మహిళకు ఇష్టమైన ఆహారాన్ని తినడానికి ఇష్టపడరు. ఇంకా చెప్పాలంటే ఆ మహిళ ఇష్టంగా తినేది ఏమిటో తెలిస్తే కలలో కూడా అటువంటి ఆహారం గురించి ఆలోచించరు కూడా.. ఎందుకంటే ఆ మహిళ తన సొంత ఇంటి గోడలను తినేస్తుంది. ఇది ఎవరికైనా వింతగా అనిపించవచ్చు. కానీ ఇది పూర్తిగా నిజం.అమెరికాలోని మిచిగాన్ నివాసి నికోల్.. తన వింత హాబీల కారణంగా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తోంది. ఎందుకంటే నికోల్ కు చైనీస్ లేదా ఇటాలియన్ ఫుడ్ వంటివి ఇష్టం ఉండవు. నికోల్ తన ఇంటి గోడల ముక్కలను తినడానికి ఇష్టపడుతుంది. ఈ అభిరుచి కారణంగా ఆమె తన ఇంటిని మొత్తం తినేసింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. తన సొంత ఇంటిని మాత్రమే కాదు తాను ఎక్కడికి వెళ్లినా సరే వారి ఇంటి గోడలను కూడా తినేస్తుంది. బంధువుల ఇళ్లను, స్నేహితుల ఇళ్లను కూడా ఇష్టంగా తినేస్తుంది.నికోల్ తమ ఇంటి గోడలను ముక్కలుగా చేసుకుని తినేస్తుండడంతో ఆమెని ఇంట్లోకి రానివ్వకుండా చాలా మంది బంధువులు, స్నేహితులు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. నికోల్ ఫుడ్ హాబిట్ కు సంబంధించిన కథ %ూజ%లో భాగస్వామ్యం చేయబడింది. నికోల్ కు సడెన్ గా తన ఇంటి ప్లాస్టార్ బోర్డ్ తో ఉన్న గోడలను తినాలనే ఇష్టం కలిగింది. ఆహారానికి బదులుగా ఇంటి గోడలగా ఉన్న ప్లాస్టార్ బోర్డ్ ని ఇష్టపడటం ప్రారంభించింది. అయితే, చికిత్స పొందిన తర్వాత ఆమె పరిస్థితి చాలా మెరుగుపడుతోంది. ఇలా తినడం కొనసాగితే ఆమె పరిస్థితి విషమించి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు.

# ఎక్కువ సంఖ్యలో పిల్లల్ని కనండి.. ఉత్తర కొరియా నేత కిమ్ పిలుపు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 04: ఉత్తర కొరియా లో జనన రేటు పడిపోతున్నది. ఈ నేపథ్యంలో ఆ దేశ నేత కిమ్ జాంగ్ ఉన్ పిలుపునిచ్చారు. శిశు జనన రేటు తరుగుదలను అడ్డుకోవాలన్నారు. ఇది ప్రతి ఇంటి సమస్య అని కిమ్ అన్నారు. ప్యోంగ్యాంగ్‌లో మహిళలతో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బర్త్ రేటు పడిపోవడాన్ని నిలువరించాలని, అలాగే పిల్లలను సరైన రీతిలో పెంచాలని, ఇవన్నీ తల్లుల బాధ్యతలను అని కిమ్ అన్నారు. యూఎన్ పాపులేషన్ ఫండ్ నివేదిక ప్రకారం 2023లో ఉత్తర కొరియాలో సగటు జనన రేటు 1.8గా ఉంది. అయితే ఇటీవల దక్షిణ కొరియా జనన రేటు కూడా దారుణంగా పడిపోయింది. ఆ దేశంలో జనన రేటు 0.78గా ఉంది. ఇక జపాన్‌లో ఫెర్టిలిటీ రేటు 1.26గా ఉంది. ఉత్తర కొరియాలో 2.5 కోట్ల జనాభా ఉంది. ఇటీవల ఆ దేశంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడింది. 1990 తరహాలో ఆ దేశం ఆకలితో అల్లాడిపోయింది. ఎక్కువ పిల్లలు కనాలని ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ప్రకటించిన విషయం తెలిసిందే.

## జ్ఞానేశ్వరి గ్లామర్ ట్రీట్.. ఇంత అందంగా ఎప్పుడూ చూసుండరు!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04:** జ్ఞానేశ్వరి కంద్రేగుల.. ఈ పేరు తెలియని తెలుగు సినీ ప్రేక్షకులు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. అద్భుతమైన అందం, అంతకు మించిన నటనతో సినీ రంగంలో కొనసాగుతున్న ఈమెకు పెద్ద ఎత్తునే ఫ్యాన్స్ ఉన్నారు. ఓ వైపు సినిమాల్లో ఫుల్ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట షేర్ చేస్తూ కుర్రకారుకు హీటెక్కిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్ వేదికగా తన అందమైన హాట్ ఫొటోలను షేర్ చేసింది.పర్పుల్ కలర్ అదిరిపోయే గౌన్ వేసుకొని అద్భుతమైన స్టిల్స్ ఇస్తూ ఫొటోలు దిగింది. అందులో జ్ఞానేశ్వరి అందాలు అదిరిపోయాయి. చాలా స్టైలిష్ గా కనిపిస్తూనే కుర్రకారును మాయ చేస్తోందీ ముద్దుగుమ్మ.





## స్లీవ్ లెస్ బ్లౌజ్.. డీప్ బ్యాక్ లో మృణాల్ సొగసు..

### ఇంత పద్ధతిగా ఎందుకు రెడీ అయ్యిందంటే?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04: 'సీతారామం' చిత్రంతో మరాఠీ ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. తన పెర్ఫామెన్స్ తో ఆకట్టుకుంది. దాంతో టాలీవుడ్ దర్శక నిర్మాతల చూపు తనపై పడేలా చేసింది. వరుస ఆఫర్లను దక్కించుకుంటోంది.ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ 'హాయ్ నాన్న' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మూడు రోజుల్లో ఈ చిత్రం అన్ని భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సందర్భంగా మృణాల్ చిత్ర ప్రచార కార్యక్రమాల్లో యాక్టివ్ గా పాల్గొంటోంది. సినిమాకు మరింత రీచ్ తెచ్చేందుకు అదిరిపోయే అవుట్ ఫిట్లలో బ్యూటీఫుల్ గా ఫొటోషూట్లు చేస్తోంది. ఈ క్రమంలో వరుసగా తన గ్లామర్ ఫొటోలను నెట్టింట పోస్ట్ చేస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా మృణాల్ చీరకట్టులో మెరిసింది. అదిరిపోయే చీరకట్టులో అందాల విందు కూడా చేసింది. పట్టుచీరలో మెరిసిన ఈ ముద్దుగుమ్మ స్లీవ్ లెస్ బ్లౌజ్ మతులు పోగొట్టింది. మరోవైపు డీప్ బ్యాక్ చూపిస్తూ చూపుతిప్పుకోకుండా చేసింది.అలాగే బ్యూటీఫుల్ స్మైల్, సంప్రదాయ లుక్ తో కుర్ర హృదయాలను దోచుకుంది. ఆ మధ్యలో హాట్ హాట్ అందాలతో అదరగొట్టిన మృణాల్ ఇంత పద్ధతిగా కనిపించడం విశేషంగా మారింది. ఇటీవల చీరకట్టులోనే ఆకట్టుకుంటోంది.

## భారీ సొగసుకి సరిపోని కొంగుతో రెచ్చిపోతూ..

## వామ్మో..నాగ చైతన్య హీరోయిన్ అరాచకం



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04: యంగ్ బ్యూటీ దక్ష నగార్కర్ చివరగా మాస్ మహారాజ్ రవితేజ రావణాసుర చిత్రంలో నటించింది. సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ప్రేక్షకులని ఆకట్టుకోలేకపోయింది. అంతకుముందే దక్ష నగార్కర్ బంగార్రాజు చిత్రంలో కొన్ని సన్నివేశాల్లో మెరిసింది. ఈ అమ్మడి అందానికి సోషల్ మీడియాలో నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఘాటైన పరువాలతో గ్లామర్ హద్దులు పెట్టుకోకుండా దక్ష చెలరేగిపోతోంది. బంగార్రాజు చిత్రంలో నటించిన అనుభవాన్ని దక్ష పలు మార్లు పంచుకుంది. బంగార్రాజు చిత్రంలో నాగ చైతన్యతో కలసి నటించాను. ఆ చిత్రంలో మా ఇద్దరి మధ్య ముద్దు సన్నివేశం ఉంది. అప్పుడు నాగ చైతన్య ఆడవారికి ఎంత గౌరవం ఇస్తారో ప్రత్యక్షంగా చూశాను. ముద్దు సన్నివేశం పూర్తయ్యాక చైతు నాకు సారీ చెప్పారు. వాస్తవానికి అది ఒక సన్నివేశం మాత్రమే. ఆయన సారీ చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన నిజమైన జెంటిల్ మాన్ అని చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు. అయితే దక్ష తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన శారీ ఫొటోస్ యువతని పిచ్చెక్కిస్తున్నాయి. గ్రీన్ శారీలో భారీ పరువాలతో దక్ష మత్తుగా ఫ్లోర్ పై ఇస్తున్న ఫోజులు నెవర్ బిఫోర్ అనే చెప్పాలి. సోషల్ మీడియాలో తన పదునైన పరువాలతో ఆకర్షించే దక్ష.. చీరకట్టులో రెచ్చిపోయింది అనే చెప్పాలి. కళ్ళు చెదిరే విధంగా కొంగు పక్కకి జరిపి ఎద సొగసుతో హొయలు పోతోంది. నడుము అందాలతో కూడా కుర్రాళ్ళని ముంచేస్తోంది.

## ఉబికివస్తున్న షేపులతో బ్యూటీ క్వీన్ మాయ..

### బ్లూ డ్రెస్ లో మతిపోగొడుతున్న దీపికా పదుకొనె



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04: దీపికా ధరించిన బ్లూ కలర్ లాంగ్ డ్రెస్ యువతని పిచ్చెక్కించేలా ఉంది. దీపికా యమా స్టైలిష్ గా ఫోజులు ఇచ్చింది.కింగ్ ఖాన్ షారుఖ్ చివరగా నటించిన 'జవాన్' ఇటీవల విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ ఆ నిలిచింది. ఈ చిత్రంలో నయనతార, దీపికా పదుకొనె ఇద్దరూ హీరోయిన్లుగా నటించారు. పఠాన్ తర్వాత దీపికాకి ఇది వరుసగా షారుఖ్ తో రెండవ బ్లాక్ బస్టర్. షారుఖ్, దీపికా జోడి సిల్వర్ స్క్రీన్ పై కనిపిస్తే ఆడియన్స్ కి ఎప్పుడూ పండగే. దీనితో జవాన్ చిత్రంలో షారుఖ్, దీపికా జోడీని ఫ్యాన్స్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా దీపికా షేర్ చేసిన ఫొటోస్ ఇంటర్నెట్ లో రచ్చ రచ్చ చేస్తున్నాయి. దీపికా ధరించిన బ్లూ కలర్ లాంగ్ డ్రెస్ యువతని పిచ్చెక్కించేలా ఉంది. ఆమె ఎద ఒంపులు యువతకి విజువల్ ఫీస్ట్ లాగా మారాయి. కంప్లీట్ బ్లూ డ్రెస్ లో దీపికా యమా స్టైలిష్ గా ఫోజులు ఇచ్చింది. సొట్ట బుగ్గలతో చిరునవ్వులు చిందిస్తూ మతిపోయే షేపులతో కవ్వింపు చర్యలు చేస్తోంది.

## తెలంగాణలో జరగబోయే దారుణాలు ఇవే..

### కాంగ్రెస్ లవర్స్ ఎంజాయ్ చేయండి, మాధవీలత తీవ్ర వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04: నటి మాధవీలత గురించి పరిచయం అవసరం లేదు. కెరీర్ ఆరంభంలో మాధవీలత స్నేహితుడా, నచ్చావులే లాంటి విజయవంతమైన చిత్రాల్లో నటించింది. ఆ తర్వాత మాధవీలత టాలీవుడ్ లో మహిళలపై జరుగుతున్న వేధింపులు, అవకాశాల పేరుతో లోబరుచుకునే ప్రయత్నాలు లాంటి సంఘటనలపై నోరు విప్పి సంచలనం సృష్టించింది. తనపై ఎన్ని వివాదాలు జరిగినా, ఎంత ట్రోలింగ్ ఎదురైనా మాధవీలత వెనక్కి తగ్గడం లేదు. సోషల్ మీడియాలో మాధవీలత తన అభిప్రాయాలని బోల్డ్ గా చెబుతూనే ఉంది. సినిమా విషయాలు మాత్రమే కాదు రాజకీయాలపై కూడా మాధవీలత సంచలన వ్యాఖ్యలు చేయడం చూస్తూనే ఉన్నాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. అధికారంలో ఉన్న కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. త్వరలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోంది. బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం, కాంగ్రెస్ గెలవడం మాధవీలతకి అంతగా నచ్చినట్లు లేదు. మీడియాలో చేసిన పోస్ట్ తీవ్ర వివాదంగా మారేలా ఉంది. కాంగ్రెస్ పార్టీ గెలుపుతో తెలంగాణలో రావణ రాజ్యం రాబోతోందని మాధవీలత వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. మాధవీలత పోస్ట్ చేస్తూ.. తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో జరగబోయే దారుణాలు ఇవే.. ఫుడ్ ఉండదు.. ఉద్యోగాలు ఉండవు.. మహిళలకు భద్రత ఉండదు.. శాంతి అసలే ఉండదు. ఎంజాయ్ చేయండి.. తెలంగాణ కాంగ్రెస్ లవర్స్ కి గుడ్ లక్.. ఇక రావణ సామ్రాజ్యం మొదలు. కాంగ్రెస్ తో పోలిస్తే బీఆర్ఎస్ కి నా మార్కులు 99 అంటూ మాధవీలత పోస్ట్ చేసింది. దీనితో కాంగ్రెస్ మద్దతుదారులు మాధవీలతని దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుని గౌరవించాలనే కనీస జ్ఞానం లేదా అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. బయట ప్రజల అభిప్రాయాలు ఎలా ఉన్నాయో ముందు తెలుసుకో అంటూ బదులిస్తున్నారు.




## నెక్ట్స్ సినిమాటోగ్రఫీ మంత్రి ఎవరు?

### కాంగ్రెస్‌తో ఎవరికి మంచి అనుబంధం ఉంది!?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04: 2023 తెలంగాణ ఎన్నికల్లో ప్రస్తుతం తెలంగాణ సీఎం ఎవరనే దానిపై సీఎల్పీ మీటింగ్ లో ఏకపక్ష అభిప్రాయం జరిగింది. హైకమాండ్ నిర్ణయం కోసం అంతా వేచి ఉన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డినే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని తెలుస్తోంది. ప్రజలూ ఆయనే మద్దతు ఉండటం విశేషం. ఇక కొత్త ప్రభుత్వంలో క్యాబినేట్ మినిస్టర్ల ఎంపిక కూడా జరుగుతోంది. ఆయా శాఖల్లో కాంగ్రెస్ సీనియర్ లీడర్లను చూస్తున్నారు. ఈ క్రమంలో నెక్ట్స్ సినిమాటోగ్రఫీ మంత్రి ఎవరనేది ఆసక్తికరంగా మారింది. సినీ ప్రముఖులు, సినిమా వాళ్ల కష్టాలను, సమస్యలను ఎవరికి చెప్పుకోబోతున్నామనేది రెండుమూడురోజుల్లో తేలనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ తో సినిమా ఇండస్ట్రీలోని వీళ్లకు మంచి అనుబంధం ఉండటం ఇంట్రెస్టింగ్ గా మారింది. అయితే బండ్ల గణేష్ పేరు గట్టిగా వినిపిస్తోంది. ఆయన కాంగ్రెస్ నాయకుడిగా పలు మార్లు పోటీలో దిగారు. కొన్నాళ్లు గా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. కానీ ఈసారి బండ్లన్న పోటీ చేయలేదు. దీంతో ఆయనకు మంత్రివర్గంలో చోటుకు ఛాన్స్ లేదు. కానీ ఏపీలో అలీకి ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ గా బాధ్యతలు అప్పగించారు. అలాగే బండ్ల గణేశ్ కూ అవకాశం ఉంటుందా? అనేది చూడాలి.మరోవైపు మెగాస్టార్ చిరంజీవి ఇండస్ట్రీపెద్దగా కొనసాగుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యలను రెండు తెలుగు ప్రభుత్వాలతో సున్నితంగా మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయనకూ కాంగ్రెస్ నేతలతో సన్నిహిత్యం ఉందని, మున్ముందూ మెగాస్టార్ సినీ సమస్యలపై మరింతగా పోరాడే అవకాశం ఉందంటున్నారు. ఇక సీఎం కేసీఆర్, కేటీఆర్, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సినీ ప్రముఖులకు అన్ని విషయాల్లో సహకరించారు. సినిమా షూటింగ్స్ కు పర్మిషన్లు, టికెట్ల రేట్ల విషయంలోనూ, సినీ కార్మికుల కోసమూ తమ వంతుగా సహకరిస్తూ వచ్చారు. దీంతో బీఆర్ఎస్ గెలవాలని టీవీ, సినీ సెలబ్రెటీలు ప్రచారం చేసిన విషయం కూడా తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ క్యాబినేట్ లో సినిమాటోగ్రఫీ మంత్రి ఎవరనేది? ఆసక్తికరంగా మారింది. సినిమా వాళ్ల కష్టాలను, సమస్యలను ఎవరు పరిష్కరించబోతున్నారనేది? చూడాలి. రేవంత్ రెడ్డి ఇండస్ట్రీలోని పలువురితో మంచి అనుబంధాలే ఉన్నాయి. ఈ క్రమంలో ఎవరి ఆ బాధ్యత వస్తుందనే చూడాలి. అలాగే కొన్నాళ్లు గా నంది అవార్డుల ప్రదానోత్సవం లేకపోవడం.. ఈ ప్రభుత్వంలోనైనా పున:ప్రారంభం అవుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుండటంతో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ స్పందించారు. త్వరలో కాంగ్రెస్ నేతలను కలిసి శుభాకాంక్షలు తెలపనున్నట్టు చెప్పుకొచ్చారు.

## విరహ వేదనలో అనసూయ

## 'నువ్వుంటే జతగా' అంటూ ఈ వయసులో అలాంటి పాటలు!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 04:యాంకర్ అనసూయ చాలా బోల్డ్. విషయం ఏదైనా పబ్లిక్ గా బద్దలు కొట్టేస్తుంది. భయపడే రకం కాదు. బీఆర్ఎస్ ఓటమిపై స్పందించిన అనసూయ తాను కాంగ్రెస్ వ్యతిరేకి అని చెప్పకనే చెప్పింది. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని ట్వీట్ చేసింది. అనసూయ గట్స్ కి చాలా మంది షాక్ అయ్యారు. బడా స్టార్స్ కూడా ఎన్నికల ఫలితాలపై మాట్లాడరు. అనసూయ ఏకంగా బికినీ ఫోటో పెట్టి షాక్ ఇచ్చింది. భర్త సుశాంక్ భరద్వాజ్ తో మ్యారేజ్ యానివర్సరీ జరుపుకునేందుకు వెకేషన్ కి వెళ్లిన అనసూయ వైట్ బికినీలో రచ్చ చేసింది. ఇదే విషయం లేటెస్ట్ ఇంటర్వ్యూలో నా భర్తతో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ నేను బికినీ వేస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి. ట్రోల్ చేయాల్సిన అవసరం ఏంటని గట్టిగా ప్రశ్నించింది.

అనసూయ బోల్డ్ పోస్ట్స్, స్టేట్మెంట్స్ గురించి చెప్పాలంటే చాలా సందర్భాలు ఉన్నాయి. తాజాగా ఇంస్టాగ్రామ్ లో విరహ వేదనతో కూడా పోస్ట్ పెట్టింది. ఐ మూవీలోని 'నువ్వుంటే నా జతగా' సాంగ్ మిక్స్ చేసి తన హాట్ ఫోటో జోడించింది. అనసూయ పోస్ట్ చూసిన నెటిజన్స్ ఈ వయసులో విరహ వేదన ఏంటని వాపోతున్నారు. కెరీర్ పరంగా చూస్తే అనసూయ ఫుల్ సింగ్ లో ఉంది. ఈ ఏడాది అరడజను చిత్రాల్లో ఆమె నటించారు. అనసూయ నటించిన మైకేల్, రంగమార్తాండ, విమానం, పెదకాపు 1, ప్రేమ విమానం చిత్రాలు విడుదలయ్యాయి.ప్రస్తుతం అనసూయ పుష్ప 2తో పాటు మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తుంది. యాంకరింగ్ కి గుడ్ బై చెప్పిన అనసూయ నటనపై పూర్తి దృష్టి పెట్టింది.


Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838